సూర్య
18 వ వసంతంలోకి ...
visit us @ http://epaper.suryaa.com
గురువారం 19 జూన్ 2025 హైదరాబాద్

# నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.



సంపుటి 18 | సంచిక 236
పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం-వసంత ఋతువు, జ్యేష్ఠబహుళ అష్టమిఉ.11-55, ఉత్తరాభాద్ర రా 11.17 వర్జం .ఉ.09.32-11.04,రాహు కాలం 13-30-15.30, దు.ఉ.08.21-09.13, దు.మ.12.44-01.37

## దౌత్యవేత్తల పునర్ నియామకానికి ఒకే

■ భారత్, కెనడా గ్రీన్ సిగ్నల్- మోదీ, కార్నీ భేటీ ■ కెనడా ప్రధాని మార్క్ కార్నీ, భారత ప్రధాని నరేంద్రమోదీ మధ్య చర్చలు



### కేంద్ర జలశక్తి మంత్రిని కలిసిన కిషన్ రెడ్డి



### కేసీఆర్ దత్తత గ్రామం వాసాలమర్రిలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు



భువనగిరి జిల్లా వాసాలమర్రి గ్రామంలో ఇండ్ల నిర్మాణం పేరుతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేతిలో మోసపోయిన ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని రాష్ట్ర రెవెన్యూ. హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. "వాసాలమర్రి గ్రామాన్ని దత్తత తీసుకుంటున్నట్లు 2020 నవంబర్ 1న ముఖ్యమంత్రి హెూదాలో కేసీఆర్ ఆనాడు ప్రకటించారు. 2021 జూన్ 22న గ్రామసభ నిర్వహించి స్థానికులతో సహపంక్తి భోజనం చేశారు. బంగారు వాసాలమర్రిగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించి ఇస్తానని హామీ ఇచ్చారు. కానీ వాస్తవంగా ఆరోజు నుంచి ముఖ్యమంత్రి పదవి నుంచి దిగిపోయే 2023 డిసెంబర్ 7వ తేదీ వరకు వాసాలమర్రి వైపు కన్నెత్తి చూడలేదని బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో విమర్శించారు. ఆయన ఫాంహౌస్‌కు వెళ్లడానికి రోడ్డు విస్తరణ కోసం రోడ్డుకు ఇరు వైపులా ఉన్న ఇండ్లను కూల్చివేసి నిలువ నీడ లేకుండా చేశారు. ఆ బాధితులు ఇండ్లు కోల్పోయి తాత్కాలికంగా గుడిసెలు, టెంట్లు వేసుకొని కాలం వెళ్లదీస్తున్నారు. బంగారు వాసాలమర్రి దేవుడెరుగు.. ఉన్న ఇండ్లను కోల్పోయామని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీరికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం అక్కున చేర్చుకుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారి ఆదేశాల మేరకు వాసాలమర్రి గ్రామంలో సర్వే నిర్వహించి ఇందిరమ్మ ఇండ్లకు అర్హులను గుర్తించడం జరిగింది. అర్హులైన 205 మందికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశాం.

### యోగాంధ్రతో ఎపిని మొదటి స్థానంలో నిలిపాలి

ఈనెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్నివిశాఖపట్నం కేంద్రంగా,రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న యోగాంధ్ర కార్యక్రమం ద్వారా పలు ప్రపంచ రికార్డులు సాధించడం తోపాటు ఎపిని దేశంలో మొదటి స్థానంలో నిలిపేందుకు అన్ని ప్రయత్నాలు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అధికారులను ఆదేశించారు.యోగాంధ్ర కార్యక్రమంపై బుధవారం రాష్ట్ర సచివాలయం నుండి ఆయన సంబంధిత శాఖల కార్యదర్శులు,జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈకార్యక్రమం నిర్వహణకు సంబంధించి ఇప్పటికే దాదాపు ఏర్పాట్లన్నీ పూర్తి కావచ్చాయని రానున్న మూడు రోజులు నిరంతరం కృషి చేసి ఈకార్యక్రమాన్ని పూర్తిగా విజయంతం చేసేలా అన్ని శాఖల అధికారులు పని చేయాలని సూచించారు.ముఖ్యంగా అధిక సంఖ్యలో యోగా కార్యక్రమంలో పాల్గోవడం,ఎక్కువ వేదికల్లో యోగాను నిర్వహించడంలోను,సర్టిఫికెట్ల జారీ వంటి పలు అంశాల్లో వీలైనన్నిఎక్కువ ప్రపంచ రికార్డులు సాధించి యోగాలో దేశంలో ఆంధ్రప్రదేశ్ ను మొదటి స్థానంలో నిలపేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిఎస్ విజయానంద్ పునరుద్ఘాటించారు.



### నా ఫోన్ ట్యాపింగ్ ముమ్మాటికీ నిజం

- నా రాజకీయ జీవితం నాశనం చేయడానికే ఈ ప్రయత్నాలు
- కేసీఆర్, జగన్ లు ఇద్దరూ తనను టార్గెట్ చేశారు -షర్మిల ఆరోపణలు



తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ జరిగిందన్నది ముమ్మాటికీ నిజమని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల స్పష్టం చేశారు. 2018-19 పొలిటికల్ టైమ్‌లో తెలంగాణా సిఎంగా కేసీఆర్, ఏపీ సిఎం జగన్‌గా ఉన్నప్పుడు చాలా సన్నిహితంగా ఉండే వారని గుర్తు చేశారు. ఈ పోన్ ట్యాపింగ్ వ్యవహారం ఈ ఇద్దరి సీఎంల జాయింట్ ఆపరేషన్ అని ఆమె అభివర్ణించారు. వాళ్ల సంబంధం ముందు రక్త సంబంధం కూడా చిన్నబోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం విశాఖపట్నంలో వైఎస్ షర్మిల విలేకర్లతో మాట్లాడుతూ.. నా ఫోన్, నా భర్త ఫోన్ టాప్ అవుతుందని తమకు స్పష్టంగా అర్థమైందన్నారు. వైసీపీ సీనియర్ నేత వైవి సుబ్బారెడ్డి స్వయంగా వచ్చి ఫోన్స్ ట్యాప్ అవుతున్నాయని నాతో పేర్కొన్నారని ఆమె గుర్తు చేసుకున్నారు. తమ ఫోన్ సంభాషణ నాకే వినిపించారని చెప్పారు.

పన్నుల వసూళ్లలో అవగాహన కల్పించండి..

## వేధింపులు వద్దు

ఆదాయార్జన శాఖల సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



## వినూత్న ప్రయోగాలకు వేదిక హైదరాబాద్

■ గూగుల్ సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్(జిఎస్ఈసి)ను ప్రారంభించిన ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి




### తెలంగాణలో సైబర్ చట్టాలను బలోపేతం చేసేందుకు టీజీ సీఎస్బీ



## ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్‌తో మంత్రి లోకేష్ భేటీ!



సూర్య
హైదరాబాద్
గురువారం
19 జూన్ 2025




# వ్యూహాత్మక విదేశీ పర్యటనలు!

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ యొక్క విదేశాంగ విధానం గత దశాబ్దంలో పూర్తిగా మారిపోయింది. ఒకప్పుడు పరిమితంగా, పరస్పరత ఆధారితంగా నడిచిన భారత దేశ విదేశీ సంబంధాలు, ఇప్పుడు దూకుడు గల విధానంతో, దేశ ప్రయోజనాలను ముందుంచే దిశగా మారాయి. ప్రత్యేకించి ప్రపంచంలో ప్రభావం కలిగిన దేశాలతో ద్వైపాక్షిక సంబంధాలను బలపరచడం, స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకోవడం, రక్షణ రంగంలో భాగస్వామ్యాలను పెంపొందించడం, విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం, ఆయుధాల కొనుగోళ్లను వ్యూహాత్మకంగా నిర్వహించడం, ఎగుమతులను గణనీయంగా పెంచడం వంటి అంశాల్లో భారతదేశం కొత్త లక్ష్యాలతో ముందుకెళుతోంది.

మోదీ విదేశీ పర్యటనలు చేసే ప్రతిసారీ, ఆయనకు ఎదురయ్యే ప్రధాన బాధ్యత ఆ దేశంతో భారత్‌కు ఉన్న సంబంధాలను ఎంతగా బలపరచగలరనే అంశమే. సంబంధాలు బలపడాలంటే మూడు ప్రధాన అంశాలపై దృష్టి అవసరం. మొదటిది ద్వైపాక్షిక సంబంధాలు, రెండవది రక్షణ సహకారం, మూడవది ఆర్థిక, వాణిజ్య, పెట్టుబడి రంగాల్లో సహకారం. ఈ మూడు దశల్లో ప్రధాని కార్యాచరణ ఉంటేనే ఆయా దేశాలపై భారతదేశ ప్రభావం పెరుగుతుంది. అలాగే ఆయా దేశాల నుంచి భారత్‌కు వచ్చే లాభాలు కూడా గణనీయంగా ఉండే అవకాశముంటుంది.

ముఖ్యంగా అమెరికా, రష్యా, ఫ్రాన్స్, జపాన్, ఇజ్రాయిల్, బ్రిటన్ వంటి దేశాలతో ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలపడాలంటే, మోదీ తీసుకోవలసిన విధానాలు వ్యవస్థాపితంగా ఉండాలి. ఆయుధాల కొనుగోళ్ళ విషయంలో పారదర్శకత ఉండేలా చూడాలి. ఒప్పందాలు కేవలం కొనుగోలు పద్ధతిలో కాకుండా, ఉత్పత్తిలో భాగస్వామ్యంగా ఉండేలా చేయాలి. దీనివల్ల భారత్‌లో తయారీ పరిశ్రమను ప్రోత్సహించే అవకాశం ఉంటుంది. 'మేక్ ఇన్ ఇండియా' లక్ష్యానికి ఇది అనుకూలంగా ఉంటుంది.

ఇక ఎగుమతుల విషయానికి వస్తే, ప్రధాని విదేశీ పర్యటనలు కేవలం ఆచార రీత్యా కాకుండా, భారత ఉత్పత్తులను ఆ దేశ మార్కెట్లలో ప్రవేశపెట్టే లక్ష్యంతో సాగాలి. ఆయా దేశాల్లో ఎలాంటి ఉత్పత్తులకు డిమాండ్ ఉందో, వాటిని గుర్తించి, భారతదేశం నుంచి ఎగుమతి చేసే మార్గాలను ఏర్పాటు చేయాలి. ఈ విధంగా భారతదేశ ఎగుమతులు పెరిగితే, విదేశీ మారక నిల్వలు పెరుగుతాయి. ఇది దేశ ఆర్థిక స్థిరతకు మార్గం వేస్తుంది.

విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డీఐ) కీలకంగా మారిన ఈ యుగంలో, ప్రధాని పర్యటనల సమయంలో పారిశ్రామికవేత్తలతో ప్రత్యేక సమావేశాలు జరిపి, భారతదేశంలో పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. ఒక్కొక్క రంగానికి ప్రత్యేక ఆహ్వాన విధానం ఉండాలి. ముఖ్యంగా ఐటి, ఉత్పత్తి రంగం, పర్యావరణ హేతుబద్ధ విద్యుత్ రంగాల్లో పెట్టుబడులు పెంచేలా చూడాలి.

ప్రపంచ రాజకీయాలలో దేశాల మధ్య నేరుగా జరుగే సంబంధాలను ద్వైపాక్షిక సంబంధాలు అంటారు. ఇవి రెండు దేశాల మధ్య నేరుగా ఏర్పడే రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక, రక్షణ, సాంకేతిక సంబంధాలను సూచిస్తాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇటీవల సంవత్సరాలలో అనేక దేశాలకు వెళ్లి ద్వైపాక్షిక చర్చలు జరిపారు. కానీ ఇప్పుడు, ఈ చర్చలను మరింత వ్యూహాత్మకంగా, కార్యాచరణాత్మకంగా మార్చే అవసరం ఉంది. ద్వైపాక్షిక చర్చల్లో దేశ ప్రయోజనాలపై స్పష్టత ఉండాలి. చర్చల ముందు భారత్ తరఫున ఏం కావాలో, ఏ రంగాల్లో సహకారం అవసరమో అర్థం చేసుకుని, ప్రతిదేశానికి ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసి వెళ్లాలి. ఉదాహరణకు, ఆఫ్రికన్ దేశాలకు తక్కువ ఖర్చుతో ఔషధాలు అందించడం, మధ్య ఆసియా దేశాలకు భారత సాంకేతికతను అందించడం, దక్షిణ అమెరికా దేశాలకు వ్యవసాయ నిపుణతను మద్దతుగా ఇవ్వడం వంటి లక్ష్యాలతో ముందుకు వెళ్లాలి.

ప్రతి దేశంతో సంబంధాన్ని సామాన్యంగా కాకుండా ప్రత్యేక మాదిరిలో చూస్తేనే మద్దతు వస్తుంది. అమెరికాతో వ్యవహరించేటప్పుడు ఆయుధాల కొనుగోలు, ఐటి రంగంలో సహకారం, భారతీయ విద్యార్థులకు వీసా విధానాలు ముఖ్యంగా చర్చించాలి. రష్యాతో చర్చల్లో ముడి చమురు, రక్షణ సాంకేతిక మార్పిడి, అంతరిక్ష రంగంలో కలిసి పనిచేయడం వంటి అంశాలు కీలకం. ఇజ్రాయెల్‌తో వ్యవసాయ సాంకేతికత, నీటి నిర్వహణ, రక్షణ సాధనాలు ప్రాముఖ్యత వహిస్తాయి. జపాన్, కొరియా వంటి దేశాలతో రైల్వే, మెట్రో, పారిశ్రామిక అభివృద్ధి, ఆటోమొబైల్ రంగాలపై దృష్టి పెట్టాలి. ఈ విధంగా, ప్రతి దేశాన్ని ఒక భాగస్వామిగా కాకుండా, ఒక ప్రయోజనకరమైన సహకార మిత్రంగా భావించి ముందుకు సాగాలి.

చర్చలలో ప్రధానమంత్రి నేరుగా పాల్గొనడం వల్ల, ప్రతినిధుల మార్గం కంటే ఫలితాలు వేగంగా వస్తాయి. ఒకవేళ ఆయా దేశాధినేతలతో నేరుగా ప్రధాని మాట్లాడితే, కొన్ని నిర్ణయాలు వెంటనే జరిగే అవకాశముంది. ఉదాహరణకు, అమెరికా అధ్యక్షుడితో మోదీ మాట్లాడిన అనంతరం తక్షణమే కొన్ని పెట్టుబడి సంస్థలు భారత్‌లో పెట్టుబడులకు ముందుకొచ్చాయి. ఇది ప్రధాని నేరుగా హస్తక్షేపం చేయడమే కారణం. ఇది ప్రతి దేశపట్ల ప్రయోగించాల్సిన వ్యూహం. ఈ చర్చల్లో భారత ప్రధానమంత్రికి ఉన్న గౌరవం, ఆయన వ్యక్తిత్వం, నమ్మకాన్ని గమనించిన ప్రతినాయకుడూ, తక్షణ నిర్ణయాలకే సిద్ధంగా ఉంటారు.

ద్వైపాక్షిక చర్చల్లో కేవలం మద్దతు తీసుకోవడమే కాకుండా, మరో దేశానికి మనం ఏమివ్వగలం అనే అంశంపైనా స్పష్టత ఉండాలి. ఒకవేళ మేము కేవలం సహాయం కోరే ధోరణిలోనే ఉంటే, ఇతర దేశాలు పూర్తిగా మన పట్ల ఆసక్తి చూపకపోవచ్చు. కానీ మన దగ్గర నుంచి వారికి ఏమి లాభం అనే అంశాన్ని ముందుగానే అర్థం చేసుకుని, అదే దిశగా చర్చలు జరిపితే, మంచి ఫలితాలు వస్తాయి. భారతదేశం ఒక స్థిరమైన ప్రజాస్వామ్య దేశం కావడం, ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద జనాభా కలిగిన మార్కెట్ ఉండటం వంటి అంశాలు మనకు బలంగా మారతాయి.

రక్షణ ఒప్పందాలు మరియు సహకారాలు దేశ రక్షణ రంగంలో కీలకమైన మూలస్తంభాలు. సమకాలీన ప్రపంచంలో దేశాలు తమ భద్రత కోసం ఇతర దేశాలతో భాగస్వామ్యాలు కుదుర్చుకోవడం తప్పనిసరి అయిపోయింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విదేశీ పర్యటనల్లో రక్షణ ఒప్పందాలపై మరింత దృష్టి పెట్టడం భారత రక్షణ వ్యవస్థకు పుష్కల లాభాలను తీసుకొస్తుంది. భారతదేశం, వివిధ దేశాలతో ఉన్న రక్షణ ఒప్పందాల ద్వారా ఆయుధాల సరఫరా, సాంకేతిక మార్పిడి, సైనిక శిక్షణ, పర్యవేక్షణ సామర్థ్యం పెంపు వంటి అంశాల్లో విప్లవాత్మక మార్పులు అనుభవిస్తోంది. ఇజ్రాయెల్, రష్యా, అమెరికా, ఫ్రాన్స్ వంటి దేశాలతో స్థాపించిన రక్షణ ఒప్పందాలు భారత సైన్యాన్ని ఆధునికీకరించడంలో పెద్ద సహాయం చేశారు. అయితే, ఈ ఒప్పందాలను మరింత విస్తరించి, స్వదేశీ తయారీ సామర్థ్యాన్ని పెంపొందించడంలో ప్రధానమంత్రి మోదీ సత్వర చర్యలు తీసుకోవాలి.

స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలు దేశాల మధ్య వ్యాపారంలో రాయితీలు, పన్ను తగ్గింపులు, వస్తువులు, సేవల గడుపుపై సులభత కల్పించే ఒప్పందాలు. ఇవి దేశాల ఆర్థికాభివృద్ధికి, అంతర్జాతీయ వాణిజ్యంలో సుదీర్ఘ సహకారానికి కీలక పాత్ర పోషిస్తాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విదేశీ పర్యటనల్లో ఈ ఒప్పందాలపై సక్రమ దృష్టి పెట్టడం దేశ ఆర్థిక స్థితిని మరింత బలోపేతం చేస్తుంది.

మోదీ విదేశీ పర్యటనలు, ద్వైపాక్షిక చర్చలు, రక్షణ ఒప్పందాలు, స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలపై కార్యాచరణాత్మక దృష్టి భారతదేశ ఆర్థిక, రక్షణ రంగాల బలోపేతానికి మూలాధారం అవుతాయి. సమగ్ర వ్యూహాలతో మరియు దీర్ఘకాలిక ప్రణాళికలతో ఈ రంగాల్లో ముందడుగు వేయడం ద్వారా భారత్ ప్రపంచ వేదికపై మరింత శక్తివంతమైన దేశంగా ఎదగగలదు. దేశ అభివృద్ధి, భద్రత, మరియు అంతర్జాతీయ గౌరవం పెంపుకు ఈ చర్యలు కీలకం. అందువల్ల ప్రధాని మోదీ గారు మరింత ప్రాక్టికల్, సంకల్పబద్ధమైన విధానాలతో ముందుకు సాగితే, భారతదేశం భవిష్యత్తులో గ్లోబల్ సూపర్ పవర్ గా నిలబడడం ఖాయం.




# భారత్ 'స్వర్ణయుగం'లోకి వెళ్లాలి!

- భారత్ లక్ష్యం - బంగారంలో అమెరికా స్థాయి!
- బంగారం భద్రతే ఆర్థిక బలానికి పునాది
- ప్రజల బంగారం, దేశాభివృద్ధికి మార్గ
- బంగారం నిల్వలు పెంచాల్సిన అవసరం
- బంగారంలో స్వయం సమృద్ధి కీలకం

తేజస్వి
హైదరాబాద్

ప్రపంచానికే పెద్దన్నగా ఉండే అమెరికా ఇప్పటికీ బంగారనిల్వల విషయంలో ఆధిపత్యం కొనసాగిస్తూనే ఉంది. తాజా లెక్కల ప్రకారం 8,133 టన్నుల బంగారం అమెరికా దగ్గర ఉంది. తర్వాతి స్థానాల్లో ఉన్న జర్మనీ,ఇటలీ,ఫ్రాన్స్ లతో కలుపుకున్నా కూడా ఇది ఎక్కువే. అంటే ప్రపంచంలో ఎలాంటి ఆర్థిక ఒడిదుడుకులు తలెత్తినా దాన్ని ఎదు-ర్కోవడానికి అమెరికాకి ఉన్న శక్తికి స్పష్టం చేస్తుంది ఈ నిల్వల సంఖ్య. ఇకపోతే మన భారత్ ఏడవ స్థానంలో 876.18 టన్నులతో ఉంది.

భారతదేశం ప్రపంచంలో బంగారం నిల్వల విషయంలో ఏడవ స్థానంలో ఉన్నప్పటికీ, ఆ స్థానాన్ని మెరుగుపరచుకోవాలన్న లక్ష్యాన్ని సాధించడానికి దేశం తన విధానాలను సమీక్షించి, పునర్వ్యవస్థీకరించాల్సిన అవసరం ఉంది. ఏ దేశమైనా తన ఆర్థిక వ్యవస్థకు బలముగా నిలబడటానికి బంగారం నిల్వలను అత్యంత ప్రాధాన్యంగా భావించాలి. ఎందుకంటే బంగారం అనేది కాలగమనంలో మారని విలువను కలిగి ఉండే ఆస్తి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఏదైనా గందరగోళం సంభవించినా, ఆర్థిక మాంద్యాలు వచ్చినా లేదా ధనోల్బణం పెరిగినా, దేశానికి ఉన్న బంగారపు నిల్వలు ఆ దేశానికి స్థిరత్వాన్ని కలిగిస్తాయి. ఇది కేవలం అంతర్జాతీయ బజారులో ప్రతిష్టకు మాత్రమే కాకుండా, దేశీయంగా ప్రజల విశ్వాసానికి కూడా దోహదపడుతుంది. బంగారపు నిల్వల కారణంగా కేంద్రీయ బ్యాంకులు తమ నాణేపు విలువను బలంగా నిలబెట్టుకోగలుగుతాయి. అంతేకాదు, విదేశీ అప్పుల పట్ల మద్దతుగా బంగారాన్ని ఉపయోగించుకోవచ్చు.

ప్రపంచ దేశాల్లో అత్యధిక బంగారపు నిల్వలను కలిగి ఉన్న అమెరికా, ఈ విషయంలో తొలి స్థానంలో ఉండటానికి ప్రధాన కారణం రెండవ ప్రపంచయుద్ధానంతరం బ్రెట్టన్ వుడ్స్ ఒప్పందం. ఈ ఒప్పందం ద్వారా అమెరికా నాణేకు ప్రపంచ నాణే రూపంలో హోదా లభించింది. దీంతో అనేక దేశాలు తమ బంగారపు నిల్వలను అమెరికాలో భద్రంగా నిల్వ చేయడం ప్రారంభించాయి. అమెరికా ఆర్థిక ప్రభావం ప్రపంచవ్యాప్తంగా ఉండటంతో, అంతర్జాతీయ సంస్థల్లో కీలక సభ్యత్వాన్ని పొందింది. ఫోర్ట్ నాక్స్ వంటి అత్యంత భద్రమైన బంగారపు నిల్వ కేంద్రాలను నెలకొల్పడం ద్వారా అమెరికా విశ్వసనీయతను మరింతగా పెంచుకుంది. ఈ విధంగా బంగారపు భద్రత మరియు నిధుల నిర్వహణలో అమెరికా ప్రపంచానికి ఆదర్శంగా నిలిచింది.

అమెరికా బంగారం భద్రపరిచే విధానాలు కూడా ప్రపంచ స్థాయిలో అత్యున్నతంగా ఉన్నాయి. కెంటకీ రాష్ట్రంలోని ఫోర్ట్ నాక్స్ కేంద్రం ప్రపంచంలోనే అత్యంత భద్రత కలిగిన బంగారం నిల్వ కేంద్రంగా పేరుగాంచింది. ఈ కేంద్రం నాణ్యమైన భద్రతా వ్యవస్థలతో, సాంకేతిక ఆధారిత పద్ధతులతో, ప్రపంచ దేశాల నమ్మకాన్ని సంపాదించగలిగింది. అమెరికా తన ప్రభుత్వ ఖాతాలో ఉన్న బంగారాన్ని పారదర్శకంగా ప్రదర్శించటంతో పాటు, దానిని అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థల పర్యవేక్షణలో ఉంచడం వల్ల ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో విశ్వాసాన్ని కలిగించింది.

అమెరికా ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తన ప్రభావాన్ని స్థాపించటంలో బంగారాన్ని పునాది గానూ, ఆధారంగా ఉపయోగించుకుంది. డాలర్‌కి ఉన్న స్థిర విలువ, అంతర్జాతీయ లావాదేవీలలో ఆ కరెన్సీకి ఉన్న గౌరవం వల్ల ప్రపంచ దేశాలు అమెరికా ఆర్థిక విధానాల పట్ల విశ్వాసాన్ని కలిగి ఉండేలా అయ్యాయి. దీంతో, ఇతర దేశాలకంటే ఎక్కువగా అమెరికా వద్దే బంగారం నిల్వలుగా ఉన్నాయి. ఇది అమెరికాను బంగారపు నిల్వల విషయంలో అగ్రస్థానంలో నిలబెట్టే ప్రధాన మూల్యం అయింది.

అమెరికాలో బంగారం తవ్వకాలు జరగడమూ మరో ముఖ్యమైన అంశం. నెవాడా, అలాస్కా వంటి రాష్ట్రాలలో బంగారం తవ్వకాల ద్వారా దేశీయ ఉత్పత్తిని పెంచడం వల్ల, దిగుమతులపై ఆధారపడాల్సిన అవసరం తక్కువ అయింది. ప్రభుత్వాన్ని అనుసరించే విధానం ప్రకారం, బంగారాన్ని విదేశీ మారక నిల్వలలో భాగంగా ఉంచడం ద్వారా అమెరికా ఎప్పటికప్పుడు ఆర్థిక భద్రతను సమర్థవంతంగా నిర్వహిస్తోంది. ఇంకొక ప్రధాన కారణం ఏమంటే, అమెరికాలో బంగారం ప్రజల చేతిలో పెద్దగా ఉండదు. దీనివల్ల బంగారం ప్రభుత్వ నిబంధనలకింద ఉంటూ, అంతర్జాతీయంగా లెక్కించే స్థాయిలో కనిపిస్తుంది.

## బంగారం నిల్వల్లో మొదటి పది దేశాలు

| | |
|---|---|
| 1. అమెరికా | 8,133.46 (టన్నుల లో) |
| | 682,276.85 (మిలియన్ల లో) |
| 2. జర్మనీ | 3,351.53 (టన్నుల లో) |
| | 281,143.57 (మిలియన్ల లో) |
| 3. ఇటలీ | 2,451.84 (టన్నుల లో) |
| | 205,672.74 (మిలియన్ల లో) |
| 4. ఫ్రాన్స్ | 2,437.00 (టన్నుల లో) |
| | 204,428.20 (మిలియన్ల లో) |
| 5. చైనా | 2,279.56 (టన్నుల లో) |
| | 191,220.94 (మిలియన్ల లో) |
| 6. స్విట్జర్లాండ్ | 1,039.94 (టన్నుల లో) |
| | 87,235.26 (మిలియన్ల లో) |
| 7. భారత్ | 876.18 (టన్నుల లో) |
| | 70,964.60 (మిలియన్ల లో) |
| 8. జపాన్ | 845.97 (టన్నుల లో) |
| | 70,964.60 (మిలియన్ల లో) |
| 9. నెదర్లాండ్స్ | 612.45 (టన్నుల లో) |
| | 51,375.79 (మిలియన్ల లో) |
| 10.పోలాండ్ | 448.23 (టన్నుల లో) |
| | 37,600.03 (మిలియన్ల లో) |

భారతదేశంలాంటి దేశాలలో అయితే బంగారం ప్రజల చెంత ఎక్కువగా ఉండటంతో, ప్రభుత్వ లెక్కలలో అది చేరదు. అందుకే అమెరికా బంగారపు నిల్వల్లో అగ్రస్థానంలో ఉన్నట్టు లెక్కలలో ప్రాముఖ్యత పొందుతుంది. చివరగా, బంగారాన్ని కరెన్సీగా కాకుండా భద్రతా మూల్యంగా గౌరవించడం కూడా అమెరికా ప్రత్యేకత. వారు దానిని ఆర్థిక స్థిరత్వానికి రక్షణగా ఉపయోగించుకుంటారు. బంగారాన్ని తిరిగి మారకద్రవ్యంగా మారుస్తూ ఆర్థిక సంక్షోభాలను అధిగమించే విధానంలో అమెరికా నైపుణ్యాన్ని ప్రదర్శిస్తుంది. ఈ విధంగా చరిత్ర, ఆర్థిక వ్యూహాలు, సాంకేతిక భద్రతా వ్యవస్థలు, అంతర్జాతీయ విశ్వాసంబీ అన్నింటినీ సమన్వయం చేస్తూ అమెరికా బంగారపు నిల్వల విషయంలో ఎప్పటికీ అగ్రగామిగా కొనసాగుతోంది.

భారతదేశం బంగార నిల్వలలో ఏడవ స్థానంలో ఉంది. ఇది ప్రజల బంగారం వినియోగంతో పోలిస్తే చాలా తక్కువ. ఎందుకంటే భారతదేశంలో ప్రజల వ్యక్తిగత బంగారం సొమ్ము దాదాపు యాభై వేల టన్నులుగా అంచనా వేయబడుతోంది. ఇది ప్రపంచవ్యాప్తంగా వ్యక్తిగతంగా బంగారాన్ని కలిగిన అత్యధిక దేశంగా భారతదేశాన్ని నిలబెడుతుంది. అయితే ఇది ప్రభుత్వ బంగారపు నిల్వలలో లెక్కించబడదు. దేశ ఆర్థిక వ్యవస్థకు ఉపయోగపడాలంటే, ప్రజల వద్ద ఉన్న బంగారాన్ని బ్యాంకింగ్ వ్యవస్థలోకి తీసుకురావడం అత్యవసరం. ఇందుకోసం ప్రభుత్వం బంగారం ముదలపై ఆధారిత పథకాలు, భద్రతా పత్రాల రూపంలో బంగారం ప్రణాళికలను ప్రవేశపెట్టింది. కానీ అవి ప్రజల్లో సరైన అవగాహనలేమి కారణంగా ఆశించిన ఫలితాలను ఇవ్వలేకపోయాయి. అందువల్ల ఈ పథకాల పునర్వివేచన అవసరం. ప్రజల మనోభావాలను గౌరవిస్తూ, బంగారాన్ని భద్రమైన పెట్టుబడిగా మార్చేలా చర్యలు తీసుకోవాలి. దేశీయంగా బంగారం ఖనిజాలను వెలికితీయడాన్ని ప్రోత్సహించడమూ అవసరం.

దేశంలో ఉన్న ఖనిజ సంపదను సద్వినియోగం చేసుకుని, దేశీయ బంగారపు ఉత్పత్తిని పెంచడం వల్ల దిగుమతులపై ఆధారపడే పరిస్థితి తగ్గుతుంది. భారతదేశంలో బంగారం వెలికితీయడానికి అవకాశాలు ఉన్న రాష్ట్రాలలో కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, జార ండ్ ముఖ్యమైనవిగా గుర్తించబడతాయి. ఈ ప్రాంతాలలో ఖనిజ సాంకేతికతను అభివృద్ధి చేసి, స్థానికులకు ఉపాధిని కల్పిస్తూ, ఆర్థికాభివృద్ధికి దోహదపడేలా చర్యలు తీసుకోవాలి. దీనితో పాటు భారతీయ రిజర్వ్ బ్యాంక్ తన విదేశీ మారక నిల్వల్లో బంగారం వాటాను క్రమంగా పెంచడం ద్వారా భవిష్యత్ ఆర్థిక గందరగోళ పరిస్థితులకు సిద్ధంగా ఉండగలుగుతుంది. అంతర్జాతీయంగా బంగారపు వ్యాపారంలో భారత్ కీలక పాత్ర పోషించాలంటే ముంబయిలో ఉన్న బులియన్ మార్కెట్ సంఘం వంటి సంస్థలను మరింత పటిష్టంగా తీర్చిదిద్దాలి. సాంకేతిక ఆధారిత బంగారం లేదా బంగారం ఆధారిత నాణే పథకాల ద్వారా బంగారాన్ని ఆధునిక ఆర్థిక వ్యవస్థకు అనుసంధానించవచ్చు. దీని వల్ల యువతలో పెట్టుబడి తత్వం పెరిగే అవకాశం ఉంటుంది. బంగారపు నిల్వలను పెంచుకోవాలంటే కేవలం ప్రభుత్వ ప్రయత్నాలతోనే కాకుండా, ప్రజల సహకారంతో కూడిన సమిష్టి కృషి అవసరం.

ప్రభుత్వ బ్యాంకులు, స్వతంత్ర ఆర్థిక సంస్థలు బంగారాన్ని భద్రంగా నిల్వ చేయడంలో భాగస్వామ్యం కావాలి. ప్రజలు తమ బంగారాన్ని బ్యాంకుల్లో జమ చేయడం వల్ల వారికి వడ్డీ రూపంలో లాభం లభించడమే కాకుండా, దేశ ఆర్థిక వ్యవస్థ బలపడుతుంది. అక్రమంగా నిల్వచేస్తున్న బంగారాన్ని గుర్తించడానికి చట్టపరంగా చర్యలు తీసుకోవాలి. అందువల్ల పారదర్శకత పెరుగుతుంది. చారిత్రకంగా కూడా భారతదేశం బంగారం పరంగా గొప్ప వారసత్వాన్ని కలిగి ఉంది. మౌర్య, గుప్త, చోళ, విజయనగర సామ్రాజ్యాల్లో బంగారం అత్యంత విలువైన ఆస్తిగా భావించబడింది. మొఘల్ యుగంలో బంగారం వినియోగం రాజ్యంలో సంపదను సూచించేది. విదేశీ పాలకుల కాలంలో బంగారాన్ని ఇతర దేశాలకు తరలించడం ద్వారా దేశ సంపదను దోచుకున్నారు. అయినప్పటికీ బంగారం పట్ల భారతీయుల ప్రేమ తగ్గలేదు. నేటికీ పండుగలు, పెళ్లిళ్ల సందర్భాల్లో బంగారానికి ప్రాధాన్యం ఇవ్వడం ఈ అభిమానం నిరూపణ. ఈ భావోద్వేగాన్ని పెట్టుబడిగా మార్చడంలో ప్రభుత్వం, బ్యాంకులు, ప్రజలు కలిసి పనిచేయాలి.

బంగారపు నిల్వల విషయంలో భారతదేశం ఏడవ స్థానాన్ని అధిగమించి, అమెరికా స్థాయికి చేరాలంటే సాంకేతికత, పారదర్శకత, అవగాహన, పాలనపరమైన చర్యలు కలిసిరావాలి. దీని కోసం దీర్ఘకాలిక ప్రణాళిక, నిరంతర లక్ష్యసాధన అవసరం. అమెరికా లాగే భారత్ తన ఆర్థిక భద్రతను బంగారంపై ఆధారపడి నిర్మించగలిగితే, భవిష్యత్ ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారతదేశం ఒక అగ్రశ్రేణి స్థానాన్ని ఆక్రమించగలదు. దేశ భద్రత, ఆర్థిక నిబంధనలు, ప్రగతిశీల విధానాలు, బంగారం ఉత్పత్తిలో స్వయం సమృద్ధి, అంతర్జాతీయ బంగారం బజారులో కీలక పాత్ర బీఇవన్నీ కలిసి భారతదేశాన్ని అమెరికా స్థాయికి తీసుకెళ్లగలవు.

# రుషికొండ రాజమహల్: రాజకీయాల మాయలో మసకబారిన ప్రజాధనం?..

అప్పన్న గొనప
9440733620



విశాఖపట్నం సమీపంలోని రుషికొండ ప్రకృతి సోయగాలతో మెరిసే సముద్రతీర ప్రాంతం. అయితే ఆ ప్రాంతం ఇటీవల వార్తల్లోకెక్కిన కారణం మాత్రం ప్రకృతి కాదు ం రాజకీయంగా వేడి పుట్టించిన ఒక నిర్మాణ ప్రాజెక్ట్. జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో, టూరిజం అభివృద్ధి పేరుతో రుషికొండలో నిర్మించిన విలాసవంతమైన భవన సముదాయం ఇప్పుడు జాతీయస్థాయిలో చర్చనీయాంశంగా మారింది. దీనిపై గత ఏడాది అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం దృష్టి సారించడం ఈ అంశానికి మరింత ప్రాధాన్యత తీసుకొచ్చింది.

ఇది నిజంగా పర్యాటక అభివృద్ధికి గాను నిర్మించబడిందా? లేక అధికారపరమైన లగ్జరీ అవసరాలకా? అనే ప్రశ్న మొదటి నుంచే వివాదాలకు తావిస్తోంది. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నిర్మాణాన్ని ప్రభుత్వ వసతుల కోసం మాత్రమే వాడతామని చెప్పినా, ఇందులో ముఖ్యమంత్రి తాత్కాలిక నివాసం, క్యాబినెట్ సమావేశాల కోసం హాలులు, అత్యాధునిక వసతులు, ఖరీదైన ఫర్నిచర్, స్విమ్మింగ్ పూల్, హెలిప్యాడ్ వంటి ఏర్పాట్లు ఉండటం ఆర్థిక సమర్థతపై సందేహాలను కలిగించాయి.

ప్రారంభంలో రూ.120 కోట్లు మాత్రమే ఖర్చవుతుందని ప్రకటించిన ప్రాజెక్ట్, క్రమంగా రూ.450 కోట్లను దాటి పోయింది. ఈ భారీ వ్యయం టెండర్ విధానాల స్వేచ్ఛ, నిబంధనల విరుద్ధంగా మార్పులపై అనేక విమర్శలకు దారితీసింది. ముఖ్యంగా ఇది %జఝీఝ్రీ =వస్త్రబశ్రీఝ- ¯అశీఅ శీఅవ (జ=%) పరిధిలో ఉండటంతో పర్యావరణ నియమావళి ఉల్లంఘనలు జరిగినట్లు పర్యావరణ కార్యకర్తలు, కోర్టులు గుర్తించాయి. ఫలితంగా ఈ భవనాన్ని చుట్టుముట్టిన వివాదాలు ప్రజల్లో ప్రభుత్వం పట్ల నమ్మకాన్ని సైతం దెబ్బతీశాయి.

ఈ సంక్లిష్ట రాజకీయ వాతావరణంలో 2024 ఎన్నికలు జరిగి, తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని కూటమి ఘన విజయం సాధించింది. చంద్రబాబు నాయుడు మళ్లీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత, ఈ రుషికొండ భవన నిర్మాణం పై విచారణ ప్రారంభమైంది. ప్రభుత్వం వేసిన ప్రత్యేక కమిటీ అనుమతుల స్థితిగతులను, వ్యయ నిర్వహణను, నిర్మాణ నాణ్యతను సమీక్షిస్తున్నది. ఆడిట్ నివేదికల ప్రకారం ం ఈ నిర్మాణంలో నిబంధనల పాటింపు లేకుండా జరిగిన అనేక లోపాలు వెలుగులోకి వచ్చాయి.

ప్రస్తుతం ఈ భవనం ఎలాంటి పనికి వినియోగించాలన్న దానిపై స్పష్టత లేని స్థితి కొనసాగుతోంది. గత ప్రభుత్వం దీనిని ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంగా వాడాలన్నదిబీ అయితే ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వం దీన్ని ప్రజలకు ఉపయోగపడే పర్యాటక కేంద్రంగా మలచాలన్న ఆలోచనలో ఉంది. కానీ, ఆ దిశగా ముందడుగు వేసేముందు, గతంలో జరిగిన అవకతవకలపై పూర్తిస్థాయి విచారణ జరగాల్సిన అవసరం ఉంది. ప్రజలు కోరుకునేది స్పష్టత, బాధ్యులపై చర్యలు, పారదర్శకత.

అయితే గత మూడేళ్ళుగా ఈ విలాసవంతమైన భవనం ఖాళీగా ఉంచబడి ఉంది. నిర్వహణ ఖర్చులు మాత్రం ఎప్పటికీ కొనసాగుతూనే ఉన్నాయి. వందల కోట్ల రూపాయల విలువైన ఈ నిర్మాణం వినియోగం లేకుండా వదిలేయబడడం బాధాకర విషయం. ఇది నేరుగా ప్రజాధనానికి నష్టం, ప్రభుత్వ ఆదాయానికి లోటు, ప్రయోజనాలు లేకుండా ఖర్చు చేసిన ఆదాయ వనరుల వృథా అనే తేటతెల్ల సంకేతాలుగా నిలుస్తోంది.

రుషికొండ భవనం చుట్టూ ఏర్పడిన ఈ రాజకీయ మబ్బులు కేవలం పాలకుల మార్పుతో తొలగిపోవు. దీనికి సమాధానం పారదర్శకత. బాధ్యులను గుర్తించి చర్యలు తీసుకోవడం, ఈ నిర్మాణాన్ని ప్రజలకు నచ్చేలా ఉపయోగించడమే నిజమైన ప్రజాస్వామ్య విజయం. ప్రజల పన్నుల రూపంలో వచ్చిన నిధులతో నిర్మించబడిన భవనం, ప్రజలకే మేలు చేసేట్లు ఉపయోగపడకపోతే ం అది కేవలం ఇటుకలు గట్టించుకున్న ఖాళీ కట్టడంగా మిగిలిపోతుంది. ప్రభుత్వాలు మారినా, ప్రజాధనం విలువ చెరగకూడదు.

ఈ భవనాన్ని చారిత్రకంగా ఒక పరిపాలనా వైఫల్యానికి నిదర్శనంగా కాకుండా ం మంచి పరిపాలనకు మారుపేరుగా నిలిపే బాధ్యత ఇప్పుడు చంద్రబాబు ప్రభుత్వం భుజాన వేసుకోవాల్సిన సమయం ఇది.

# నవభారత నిర్మాణం - జన గణన తో శ్రీకారం

డా.డి.వి.జి. శంకరరావు,మాజీ ఎంపీ.
9440836931




146 కోట్ల మంది ప్రజలతో,ప్రపంచ జనాభాలో మొదటి స్థానం లో ఉన్న భారత దేశం, జనాభా లెక్కల ప్రక్రియ కు శ్రీకారం చుట్టింది.అందుకు గాను కేంద్రం అధికారిక నోటిఫికేషన్ విడుదల చేసింది.దాని ప్రకారం దేశంలో రెండు విడతల్లో గణన జరిగి 2027 మార్చి ఒకటవ తారీఖు కి కొత్త అధికారిక లెక్కలు పూ-ర్తవుతాయి.దశాబ్దానికి ఒక సారి జరగాల్సిన గణన ఈసారి కోవిడ్ పరిస్థితుల కారణంగా సమయానికి జరగక, ఏడేళ్లు ఆలస్యంగా జరగబోతోంది.ఈ గణన దేశ రాజకీయ,శాసన,పాలన ముఖచిత్రాల్ని మార్చబోతోంది.కొత్త జనాభా లెక్కల ఆధారంగా పార్లమెంట్ నియోజక వర్గాల పునర్విభజన జరిగి 2029 ఎన్నికలకు దేశం సిద్ధపడుతుంది.ఇంతవరకూ 1971 జనాభా ఆధారంగా ఉండడం వల్ల, అప్పటికీ,ఇప్పటికీ అది ఎన్నో రెట్లు పెరగడం వల్ల నియోజక వర్గాలు కూడా ఎక్కువవుతాయి.వాటిని ఎలా వివాద రహితంగా పెంచాలన్నది పెద్ద సవాలు.ఇప్పటికే దక్షిణాది రాష్ట్రాలు తాము నష్టపోగల పరిస్థితి పట్ల ఆందోళన వెలిబుచ్చుతూ,కేంద్రాన్ని హెచ్చరిస్తున్నాయి.అలాగే రానున్న ఎన్నికల్లో 33 శాతం మహిళా రిజర్వేషన్ చట్టసభలకు అన్వయిస్తామని పార్లమెంట్ చట్టం చేసింది. ఈసారి స్వతంత్ర భారత దేశం లో మొదటి సారిగా జనాభా లెక్కల్లో కుల గణన కూడా జరగబోతోంది. ఇప్పటి వరకూ కులాల విషయంలో 1931 లెక్కలే ప్రాతిపదికగా కొనసాగాయి.రానున్న కొత్త లెక్కలు మరింత వాస్తవ చిత్రాన్ని ఆవిష్కరిస్తుంది.అయితే అది రాజకీయ ప్రభావం తో కొత్త వివాదాల్ని తీసుకురావచ్చు.ఉదాహరణకి పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం అక్కడి ఓబీసీ లిస్టు లకు 76 కులాల్ని జత చేర్చింది.ఒక వైపు కోర్టులు కొత్తగా కలిపినవి తీస్తుంటే,ఇంకో వైపు ప్రభుత్వం మళ్లీ కలుపుతూ పోతుంది. ఇలాంటి రాజకీయ విన్యాసాలతో అసలు సామాజిక న్యాయం వెనకబడుతుంది.ఏదేమైనా అసలు గణాంకాలు,వాస్తవ స్థితులు పారదర్శకంగా ప్రజల ముందు ఉండాలి.సామాజిక న్యాయం అమలు వాటిపైనే ఆధారపడి ఉంటుంది.కనుక ఖచ్చితత్వం తప్పనిసరి.ఆధునిక సాంకేతికత సాయంతో,రాజకీయ సంకల్పం తో జనగణన సజావుగా సాగాలి.భారత దేశం సంపన్న దేశంగానే కాకుండా ఆర్థిక,సామాజిక,ప్రాంతీయ అంతరాలు లేని దేశంగా రూపుదిద్దుకోడానికి జనగణన మొదటి మెట్టు.

## సిమెన్స్ ఇండియా బుల్లెట్ రైలుకు విద్యుత్ సరఫరా చేయనుంది

దినేష్‌చంద్ర ఆర్ అగర్వాల్ ఇన్‌ఫ్రాకాన్ ప్రైవేట్ లిమిటెడ్, సిమెన్స్ లిమిటెడ్ మరియు సిమెన్స్ మొబిలిటీ జీఎంబీహెచ్ నేతృత్వంలోని కన్సార్టియం భారతదేశపు మొట్టమొదటి హై-స్పీడ్ రైలు ప్రాజెక్ట్ కోసం నేషనల్ హై స్పీడ్ రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ నుండి ఒక ప్రధాన ఒప్పందాన్ని పొందింది. సుమారు ₹4,100 కోట్ల విలువైన సిమెన్స్ లిమిటెడ్ వాటా ₹1,230 కోట్లు, ఇది అధునాతన సిగ్నలింగ్ మరియు టెలికమ్యూనికేషన్ వ్యవస్థల రూపకల్పన, సంస్థాపన మరియు దీర్ఘకాలిక నిర్వహణను కవర్ చేస్తుంది. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ భారతదేశ జాతీయ రైలు ప్రణాళిక 2030లో ఒక ప్రధాన భాగంగా ఉంది, ముంబై-అహ్మదాబాద్ కారిడార్‌లో రైళ్లు గంటకు 350 కి.మీ వేగంతో నడపడానికి వీలు కల్పిస్తుంది. సిమెన్స్ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన యూరోపియన్ రైలు నియంత్రణ వ్యవస్థ లెవల్ 2ని అమలు చేస్తుంది, ఇది నిజ-సమయ రైలు పర్యవేక్షణ, నిరంతర వైర్‌లెస్ కమ్యూనికేషన్ మరియు కేంద్రీకృత ట్రాఫిక్ నియంత్రణను అనుమతిస్తుంది. అమలు వ్యవధి 54 నెలలు, తరువాత దీర్ఘకాలిక విశ్వసనీయత మరియు సామర్థ్యాన్ని నిర్ధారించడానికి సిమెన్స్ 15 సంవత్సరాల నిర్వహణ మద్దతును అందిస్తుంది.

సిమెన్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ %డ% సిఇఓ సునీల్ మాథుర్ మాట్లాడుతూ, ఈ ప్రాజెక్ట్ 'మేక్ ఇన్ ఇండియా' చొరవకు మరియు ప్రపంచ స్థాయి, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న రవాణా పరిష్కారాలను అందించడానికి సిమెన్స్ అంకితభావాన్ని పునరుద్ఘాటిస్తుంది. ఇటిసిఎస్ లెవల్ 2 టెక్నాలజీ ఇప్పటికే 50 కంటే ఎక్కువ దేశాలలో వాడుకలో ఉంది, ఇది భారతదేశ రైలు మౌలిక సదుపాయాలను ఆధునీకరించడంలో కీలకమైన ముందడుగుగా నిలిచింది.



## ఐక్యూ జెడ్10 లైట్ 5జీ ఆవిష్కరణ




హైదరాబాద్, : హై పెర్‌ఫార్మెన్స్ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ ఐక్యూ ఫుల్లీ లోడెడ్ 5జీ ఎంటర్టైన్మెంట్ కోసం జెడ్10 లైట్ 5జీని ఆవిష్కరించింది. ఈ సందర్భంగా ఐక్యూ సీఈఓ నిపున్ మార్యా మాట్లాడుతూ కాలేజీ విద్యార్థులకు, 5జీ అప్‌గ్రేడ్ కావాలనుకునే వినియోగదారుల కోసం ప్రత్యేకంగా దీనిని రూపొందించామని తెలిపారు. ఈ ఫోన్ వీడియోలు చూసేందుకు, ఆన్‌లైన్ క్లాసులు వినేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఫంక్షనల్ ఫీచర్లు, స్టైలిష్ డిజైన్తో ఆకట్టుకుంటుందన్నారు. ఈ ఫోన్‌కు అతిపెద్ద 6000 ఎంఏహెచ్ బ్యాటరీ ఉండడం విశేషం అన్నారు. మీడియా టెక్ డైమన్సిటీ 6300 5జీ ప్రాసెసర్, స్మూత్ 5జీ కనెక్టివిటీ, ఐపీ64 డస్ట్, వాటర్ రెసిస్టెన్స్ వంటివి విశ్వసనీయ డివైస్‌గా నిలిపాయన్నారు. 4జీబీ, 128జీబీ వేరియంట్ రూ.9,999 (నెట్ ధర రూ.9,499), 6జీబీ 128జీబీ వేరియంట్ రూ.10,999 (నెట్ ధర రూ.10,499), 8జీబీ 256జీబీ వేరియంట్ రూ.12,999 (నెట్ ధర రూ.12,499) ఉన్నాయన్నారు. ఈ పోన్ సైబర్ గ్రీన్, టైటానియం బ్లూ రంగులలో కలదన్నారు. జూన్ 25వ తేదీ నుంచి ఐక్యూ ఈస్టోర్, అమెజాన్.ఇన్ లో లభ్యం కానున్నాయన్నారు. ఎస్‌బీఐ క్రెడిట్/డెబిట్ కార్డుతో కొనుగోలు చేసిన వినియోగదారులకు రూ.500 తక్షణ డిస్కౌంట్ లభిస్తుందన్నారు. భారతీయ యువత జీవనశైలిని మెరుగుగా అర్థం చేసుకునే ఫోన్ కావాలనుకున్నామన్నారు. బింజ్-వాచ్, సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండడం వంటి అవసరాలకు అనుగుణంగా ఇది రూపొందించామన్నారు.

ఈ సందర్భంగా అమెజాన్ ఇండియా స్మార్ట్‌ఫోన్స్, యాక్సెసరీస్ విభాగం ప్రతినిధి తన్మయ్ షా మాట్లాడుతూ అమెజాన్ లో 5జీ స్మార్ట్‌ఫోన్ల జాబితాలో ఐక్యూ జెడ్10 లైట్ 5జీని చేర్చడం ఆనందంగా ఉందన్నారు. గతంలో బడ్జెట్ 5జీ విభాగంలో బెస్ట్ సెల్లర్‌గా నిలిచిన ఐక్యూ జెడ్9 లైట్ 5జీ లెగసీని ముందుకు తీసుకెళ్తుందన్నారు. ఈ ఫోన్‌ను ప్రత్యేకంగా రోజంతా వినోదం కోరుకునే వినియోగదారుల కోసం రూపొందించామన్నారు. చౌకగా మంచి పనితీరు కోరుకునే వినియోగదారుల ఆశలను నెరవేర్చగల సామర్థ్యం దీనిలో ఉందన్నారు. ఆకర్షణీయమైన ఆఫర్లు కలవన్నారు.

## 23న ఒప్పో కె13 ఎక్స్ 5 జి రాక




ఒప్పో ఇండియా జూన్ 23, 2025న సరికొత్త ఒప్పో కె13 ఎక్స్ 5 జి ని విడుదల చేయడానికి సిద్ధమవుతోంది, ఇది ముఖ్యంగా యువ విద్యార్థులు మరియు రాజీ లేకుండా మన్నిక మరియు ఆల్ రౌండ్ కార్యాచరణను కోరుకునే ప్రారంభ నిపుణుల కోసం రూపొందించబడింది. డ్రాప్-ప్రూఫ్ హార్డ్‌వేర్ నుండి పవర్-ప్యాక్డ్ ఇంటర్నల్‌ల వరకు, ఒప్పో కె13 ఎక్స్ 5 జి ₹15,000 లోపు దృఢమైన మరియు అత్యంత మన్నికైన స్మార్ట్‌ఫోన్‌ను అందించడానికి ఆపలేని బలం, స్మార్ట్ డిజైన్ మరియు తదుపరి తరం వినోదాన్ని కలిపిస్తుందిదాని సొగసైన ఆకర్షణను కోల్పోకుండా.

ఏరోస్పేస్-గ్రేడ్ ఏఎం 04 అల్యూమినియం మిశ్రమం పునాదిపై నిర్మించబడిన 360ీ డ్యామేజ్-ప్రూఫ్ ఆర్మర్ బాడీ స్మార్ట్‌ఫోన్ మన్నికలో కొత్త ప్రమాణాలను నిర్దేశిస్తుంది. క్రిస్టల్ షీల్డ్ గ్లాస్, బయోమిమెటిక్ స్పాంజ్ షాక్ అబ్జార్ప్షన్ సిస్టమ్ మరియు ఐపి 65 నీరు %డ% ధూళి నిరోధకతతో బలోపేతం చేయబడినఒప్పో కె13 ఎక్స్ 5 జి ఎస్ జి ఎస్ గోల్డ్ డ్రాప్ సర్టిఫికేషన్ మరియు సైనిక ప్రమాణాల ద్వారా దృఢంగా ధృవీకరించబడింది. 700 మిలియన్ సంవత్సరాల సముద్ర స్పాంజ్ పరిణామం నుండి ప్రేరణ పొందిన వినూత్నమైన స్పాంజ్-ఆధారిత షాక్ శోషణ, ప్రభావాన్ని 90% వరకు తగ్గించడానికి సహజ ఒత్తిడి వ్యాప్తిని అనుకరిస్తుంది, బల్క్‌ను జోడించకుండా ఉన్నతమైన అంతర్గత రక్షణను అందిస్తుంది. ఇవన్నీ దానిని తీసుకువెళ్లడానికి తేలికైనవిగా, కానీ రోజువారీ గందరగోళాన్ని తట్టుకునేంత బలంగా ఉన్నాయని నిర్ధారిస్తాయి - కాఫీ చిందటం మరియు ప్రమాదవశాత్తు చుక్కల నుండి వర్షపు రోజుల ప్రయాణాల వరకు.

### లైఫ్ సర్కిల్ కు డీబీఎస్ ఫౌండేషన్ ఇంపాక్ట్ బియాండ్ అవార్డు


DBS
Live more, Bank less


డీబీఎస్ ఫౌండేషన్ ఇంపాక్ట్ బియాండ్ అవార్డ్ 2024 పురస్కారాన్ని అందుకున్న నాలుగు అంతర్జాతీయ సంస్థల్లో ఒకటిగా హైదరాబాద్‌కి చెందిన సామాజిక సంస్థ లైఫ్ సర్కిల్ హెల్త్ సర్వీసెస్ నిల్చింది. వయోవృద్ధుల సంఖ్య పెరుగుతున్న సమాజాల్లో, వారి అవసరాలను తీర్చే ప్రభావవంతమైన వ్యాపార సంస్థలకు దన్నుగా నిల్చేందుకు ఉద్దేశించి గతేడాదే ఈ అవార్డు ప్రారంభించబడింది.

